ప్రజలపై భారమే బాబు లక్ష్యం

- నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి
- విద్యుత్తు చార్జీల పెంపుపై వైఎస్సార్ సీపీ పోరుబాట
- పట్టణ వీధుల్లో భారీ ర్యాలీ
- ఈఈకి వినతి పత్రం అందజేత


సామర్లకోటలోని ఏపీ ఈపీ డీసీఎల్ ఈఈ కార్యాలయం వద్ద దొరబాబు ఆధ్వర్యంలో నిరసన

సామర్లకోట: ఎన్నికల హామీలను చంద్రబాబు అమలు చేసిన దాఖలాలు లేవని, దీనిలో భాగంగానే విద్యుత్ చార్జీల పెంపని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు అన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై పోరుబాట నిర్వహించిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సామాన్య ప్రజలపై విద్యుత్ చార్జీలు భారాన్ని దృష్టిలో ఉంచుకొని బాధితులకు అండగా ఉండాలనే లక్ష్యంతో జగన్ పిలుపు మేరకు నిరసన చేపట్టినట్టు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడానికి వీలులేదని, ఇప్పటి వరకు పెంచిన రూ.16 వేల కోట్లు ప్రజలకు తిరిగి ఇవ్వాలని డిమాండ్ తెలియజేశారు. జనవరి మూడో తేదీన విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చేపట్టిన ఆందోళన విజయవంతం చేయాలని దొరబాబు పిలుపు నిచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఉబా జాన్‌మోజెస్, నెక్కంటి సాయిప్రసాద్, ఎంపీపీలు బొబ్బరాడ సత్తిబాబు, పెంకే సత్యవతి, జెడ్పీటీసీ సభ్యుడు గవరసాని సూరిబాబు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, పార్టీ జిల్లా పరిషత్ అధ్యక్షుడు మోరంపూడి శ్రీరంగనాయకులు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మేడిశెట్టి వీరభద్రం, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సేపెని రూప, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరంరెడ్డి నాని, పట్టణ అధ్యక్షుడు పాగా సురేష్‌కుమార్, పెద్దాపురం పట్టణ పార్టీ అధ్యక్షుడు కాపుగంటి కామేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తలారి దొరబాబు, సీనియర్ రాజకీయ నాయకుడు అత్తిలి వెంకటసీతారామస్వామి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు మన్యం చంద్రరావు, పెద్దాపురం మైనార్టీ అధ్యక్షుడు జానీ, నాయకులు ఇనకోట విష్ణుచక్రం, నల్లల గోవిందు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హోరెత్తిన నిరసన

విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ పోరుబాట హోరెత్తింది. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు విద్యుత్ చార్జీ బాధితులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయానికి చేరుకున్న వారితో కలిసి ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, మెహర్ కాంప్లెక్స్, మతం సెంటర్, స్టేషన్ సెంటర్, గాంధీచౌక్, మున్సిపల్ కార్యాలయం, పాత తహసీల్దార్ కార్యాలయం మీదుగా మోటారు సైకిలు ర్యాలీ బ్రౌన్‌పేట వరకు నిర్వహించారు. అక్కడి నుంచి పాదయాత్రగా ఏపీ ఈపీ డీసీఎల్ కార్యాలయానికి చేరుకుని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. పెంచిన విద్యుత్తు చార్జీలను తగ్గించాలని, ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల విద్యుత్ బోర్లకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని, ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నినాదాలు చేసి అనంతరం విద్యుత్ ఈఈ ఎవీఎస్‌డీఎస్ ప్రభాకర్‌కు దొరబాబు వినతి పత్రం అందజేశారు.


సామర్లకోటలో దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మోటారు సైకిల్ ర్యాలీ

చార్జీలపై పోరు.. జనహోరు

- విద్యుత్ చార్జీల పెంపునకు నిరసనగా వైఎస్సార్ సీపీ ఆందోళన
- పిఠాపురంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గీత ఆధ్వర్యంలో ర్యాలీ
- అధికారులకు వినతి పత్రాల అందజేత


పిఠాపురం సబ్ స్టేషన్ వద్ద డీఈ శ్రీనివాస్, ఏఈ నాగేశ్వరరావులకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొత్తపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా విస్మరిస్తోందని, విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జి వంగా గీత మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం వంగా గీత ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. పిఠాపురం రాజుగారి కోట వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నినాదాలు చేస్తూ అగ్రహారంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ కార్యకర్తలతో బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం విద్యుత్ శాఖ డీఈ శ్రీనివాస్, ఏఈ నాగేశ్వరరావుకు వినతి పత్రాలు అందజేశారు. ఈ పోరుబాట ఆందోళనలో సుమారు 300 మంది వైఎస్సార్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగా గీత మాట్లాడుతూ తక్షణమే గృహ విద్యుత్ వినియోగదారులపై మోపిన రూ.15,485.36 కోట్ల చార్జీల భారాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక విద్యుత్ చార్జీలను పెంచడం ఎంతవరకూ సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల వరకూ విద్యుత్‌ను ఉచితంగా ఇచ్చిందని, దానిని యథావిధిగా కొనసాగించాలన్నారు. వ్యవసాయానికి 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందించాలని, వ్యవసాయ పంపుసెట్లకు నూతన కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. విద్యుత్ చార్జీలు భారీగా పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై పెనుభారం పడుతోందన్నారు. గతంలో రూ.వందల్లో ఉన్న విద్యుత్ బిల్లులు ఇపుడు రూ.వేలల్లో వస్తున్నాయన్నారు. పంటలకు సాగునీరు అందక రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ చార్జీల పెంపును విరమించుకునే వరకూ పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు ఉలవకాయల నాగలోవరాజు, బుర్రా అనుబాబు, పార్టీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, జవ్వాది నాయుడు, డీసీసీబీ డైరెక్టర్ మొహిద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ కరణం చిన్నారావు, జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత, జిల్లా యువజన అధ్యక్షుడు కొప్పన శివనాథ్, అరిగెల రామన్నదొర, జ్యోతులు బాబులు, కట్టా బుల్లేశ్వరావు, పార్టీ నేతలు గండేపల్లి బాబీ, కొత్తపల్లి వీరవెంకట సత్యనారాయణ, కౌన్సిలర్లు లలిత, తలిశెట్టి వెంకటేశ్వరరావు, అరిగెల వరలక్ష్మి, లంకా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


ఈఈ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దవులూరి దొరబాబు


పిఠాపురం సబ్ స్టేషన్ వద్ద మాట్లాడుతున్న వంగా గీత

పింఛను పైనే ఆధారపడి జీవిస్తున్నా



పింఛనుపై ఆధారడి జీవిస్తున్న తనకు పెరిగిన విద్యుత్ చార్జీలు భారంగా ఉన్నాయి. గతంలో రూ.120 విద్యుత్ బిల్లు వచ్చేది. ప్రస్తుతం రూ.600 బిల్లు వచ్చింది. ఒంటరిగా ఉంటున్న తనకు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదు.

– **బొంగా సత్యవతి,** వృద్ధురాలు, భాస్కర్‌నగర్, సామర్లకోట

పెరిగిన చార్జీలతో భారం



విద్యుత్ చార్జీలు పెరగడంతో కుటుంబ భారం పెరుగుతుంది. ప్రస్తుత సీతాకాలంలోనే రూ.300 ఉండే విద్యుత్తు బిల్లు ప్రస్తుతం రూ.450 వచ్చింది. వేసవిలో మరింత పెరిగే అవకాశం ఉంది.

– **తాడి సత్యవతి,** గృహిణి, నాగంపేట

ధరలు పెరిగే అవకాశం



విద్యుత్ చార్జీలు పెరగడంతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగే అవకాశం ఉంది. గత నెల రూ.300 ఉండే విద్యుత్ బిల్లు ఈనెలలో రూ.480 వచ్చింది. పేద ప్రజలకు విద్యుత్ చార్జీలపై రాయితీ ఇవ్వాలి.

– **జీగటాపు సత్తిబాబు,** మర్లావ, పెద్దాపురం మండలం.

క్లుప్తంగా

108 వాహనంలో ప్రసవం


108 వాహనంలో మగ బిడ్డకు జన్మనిచ్చిన గంగా భవాని

పిఠాపురం: గొల్లప్రోలు జగనన్న కాలనీకి చెందిన బుల్లి గంగా భవాని 108 వాహనంలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు పురిటి నొప్పులు రావడంతో శుక్రవారం 108 వాహనంలో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే ప్రసవం జరిగింది. రెండో కాన్పులో పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డలను 108 సిబ్బంది పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్సులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ పి.వరప్రసాద్, పీఐఎల్‌ఓటీ రాంబాబు ఆమెకు వైద్య సేవలు అందించారు.

సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు


గొల్లప్రోలులో పంట కాలువలను పరిశీలిస్తున్న సునీల్ కుమార్

కొత్తపల్లి: రైతులకు సాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు గోదావరి ఈస్టర్న్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మారాలశెట్టి సునీల్ కుమార్ తెలిపారు. గొల్లప్రోలులో పలు కాలువలను శుక్రవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కాలువల ఆధునీకరణ, గండ్లు పుడ్చడం వంటి పనులపై అధికారులతో చర్చించారు. అయన వెంట డీసీ వైస్ చైర్మన్ దువ్వ వెంకట కొండలరావు, పాలపర్తి వీర్రాజు, ఇరిగేషన్ ఏఈ పద్మజ తదితరులు ఉన్నారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

కొత్తపల్లి: పెద్దాపురం–పాయకరావుపేట లైన్‌ను మార్పు నేపథ్యంలో గొల్లప్రోలు మండలంలోని పలు గామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం డివిజన్ ఈఈ ఏవీఎస్ఎస్ ప్రభాకరావు శుక్రవారం తెలిపారు. చేబ్రోలు వాటర్ వర్క్స్, చేపలు, రొయ్యల చెరువులు, మల్లవరం, ఎ. విజయనగరం, సూరంపాలెం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి సాయత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. విద్యుత్ వినియోగదారులు విషయం గమనించి సహకరించాలని కోరారు.

మిగులు బడ్జెట్ రూ.62,300 ఆమోదం


మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించిన దొరబాబు తదితరులు

- సాదాసీదాగా మండల బడ్జెట్ సమావేశం
- దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి

పెద్దాపురం: స్థానిక మండల పరిషత్ బడ్జెట్ సమావేశం సాదాసీదాగా ముగిసింది, ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి నేపథ్యంలో అర్ధంతరంగా ముగించారు. ఎంపీడీఓ శ్రీలలిత ఆధ్వర్యంలో నిర్వహించిన మండల బడ్జెట్‌ను కార్యాలయ పరిపాలనాధికారి సత్యనారాయణమూర్తి చదివి వినిపించారు. 2025–26 మండల పరిషత్ సాధారణ బడ్జెట్‌లో ఆదాయం 83 కోట్ల5 లక్షల 75 వేల 400, వ్యయం 83 కోట్ల 05 లక్షల 13 వేల 100 కాగా మిగులు బడ్జెట్ 62,300 కాగా సభ్యుల ఆమోదంతో సమావేశం ముగించారు. తొలుత ఎంపీపీ సత్యవతి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.


దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మండల సభ్యులు

ప్రపంచం మెచ్చిన నేత మన్మోహన్

సామర్లకోట: ప్రపంచం మెచ్చిన నేతగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు తెచ్చుకున్నారని వైఎస్సార్ సీపీ పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు పాగా సురేష్ ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ మృతి సందర్భంగా శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపారు.

అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలి



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కరణం ప్రసాదరావు

పెద్దాపురం: అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను తక్షణమే పదవి నుంచి తొలగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు డిమాండ్ చేశారు. స్థానిక వరహాలయ్యపేట యాసలపు సూర్యారావు భవనంలో శుక్రవారం సిరిపురపు శ్రీనివాస్ అధ్యక్షతన సీపీఎం విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం ప్రసాదరావు మాట్లాడుతూ అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఈ నెల 30న అన్ని మండల కేంద్రాల్లో ధర్నా నిర్వహించేందుకు సమాయత్తం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ హయాంలోనే దళితులు, పేదలపై దాడులు పెరుగుతున్నాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా అమిత్‌షాను తొలగించాలని చేపట్టే ధర్నాలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తొలుత కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, మండల కన్వీనర్ డి.క్రాంతికుమార్, డి.కృష్ణ, సత్యనారాయణ, వీర్రాజు, అప్పన్న, గడిగట్ల సత్తిబాబు, యాసలపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు ప్రత్యేక పూజలు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, చండీహోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


బంగారు, వెండి పుష్పాలతో పూజలు అందుకుంటున్న అమ్మవారు

నేడు జయప్రకాష్ నారాయణ రాక

సామర్లకోట: విశ్రాంత కలెక్టర్, లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకుడు జయప్రకాష్‌నారాయణ శనివారం సామర్లకోట వస్తున్నారు. రాజమహేంద్రవరం నుంచి సామర్లకోట చేరుకుని అక్కడ వైఆర్ఎల్ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులతో మాట్లాడతారు. అక్కడి నుంచి వేట్లపాలెం గ్రామంలోని రామకృష్ణ సేవా సమితి చేరుకుని చిన్న పిల్లలతో ముచ్చటించనున్నారు. అక్కడతి నుంచి కాకినాడ వెళ్లనున్నారు.

11న హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభ

కొత్తపల్లి: పిఠాపురం అగ్రహారంలోని దత్త క్షేత్రం ఆడిటోరియంలో వచ్చే నెల 11న హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర మహాసభను నిర్వహించనున్నట్లు ఆ సంఘ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆహ్వాన కమిటీ సభ్యుడు డేరా రాజాబాబు శుక్రవారం తెలిపారు. ఈ సభలో సంఘ రాష్ట్ర, జాతీయ అధ్యక్షులు, కార్యదర్శులు, జిల్లా కమిటీలను ఎన్నుకుంటారని చెప్పారు. హైందవ ఉపాధ్యాయులు ఈ మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి	
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494
మూలపేట	9133666825
నాగులపల్లి-1,2	9493288248
అమీనాబాద్ -1	8555818794
అమీనాబాద్-2	8332006890
యండపల్లి-1	9949563505
యండపల్లి-2	9391545575
గోర్స	9392881512
పొన్నాడ-1	9704397769
పొన్నాడ-2	8106235468
కుతుకుడుమిల్లి	9493982629
వాకతిప్ప	9618788873
అమరవిల్లి	9059551199
కొత్తమూలపేట	9666855856
పాత, కొత్త ఇసుకపల్లి	9154403429
గ్రామ రెవెన్యూ అధికారుల ఫోన్ నెంబర్లు	
అమీనాబాద్-1	7386077149
అమీనాబాద్-2	7780567256
గోర్స	9849656965
ఇసుకపల్లి	9849731604
కొమరగిరి-1	9704528158
కొమరగిరి-2	9502081478
కొండెవరం-1,2	9292353211

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాసుపత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

పూడికతీతకు సహకరించాలి


పూడికతీత పనులను పరిశీలించిన కమిషనర్ శ్రీవిద్య

- మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య

సామర్లకోట: ప్రధాన డ్రైన్లలో పూడిక పెరిగిపోవడం వల్ల కొద్దిపాటి వర్షాలకే ఆయా రోడ్లు చెరువులుగా మారుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని డ్రైన్లలో పూడికతీత పనులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య అన్నారు. స్థానిక శెట్టిబలిజపేట మీదుగా వెళ్తున్న ప్రధాన డ్రైన్‌లో పూడిక తీసి 25 ఏళ్లు కావడంతో కొద్దిపాటి వర్షాలకు శెట్టిబలిజ పేట ముంపునకు గురి అవుతోందని, దీనిని దృష్టిలో ఉంచుకుని పూడికతీత పనులు నిర్వహించాలని 22వ వార్డు కౌన్సిలర్ పితాని కృష్ణ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో శుక్రవారం మతంసెంటర్‌లోని యూనియన్ బ్యాంకు సమీపంలో ఉన్న ప్రధాన డ్రైన్ నుంచి పూడికతీత పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైన్‌లో పూడిగతీతకు అవరోధంగా ఉన్న ఆక్రమణలు తొలగించడానికి కొందరు నిరాకరించడంతో కమిషనర్ పూడికతీత పనులకు అందరూ సహకరించాలన్నారు. ఆక్రమణలు తొలగించడానికి అంగీకరించకపోతే రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి పోలీసుల సహకారంతో ఆక్రమణలు తొలగిస్తామని హెచ్చరించారు. అంత వరకు రాకుండా డ్రైన్లలో పూడికతీత పూర్తయ్యే వరకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పితాని కృష్ణ, కాంట్రాక్టరు సత్యనారాయణ, సచివాలయ ఇంజినీరింగ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

- తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి


రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర రెడ్డి

సామర్లకోట: రైతుల స్వాధీనంలో ఉన్న భూ సమస్యను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్టు తహసీల్దార్ కొప్పూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. మండల పరిధిలో వేట్లపాలెం పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి ఈ రీ సర్వే గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూములకు సంబంధించిన యథార్థ పరిస్థితులపై ప్రతీ రైతు సహకరించాల్సి ఉంటుందన్నారు. అవసరమైన సమయంలో నోటీసులు ఇచ్చి రైతులకు న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లి వెంకట లక్ష్మి, ఉపసర్పంచ్ గోలి శ్రీరామ్, మాజీ ఎంపీపీ కొండపల్లి కృష్ణమూర్తి రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసు, మండల సర్వేయర్ పి.సీ తారామాచార్యులు, గ్రామ సర్వేయర్లు టి.సాయిరాం, ఎ.సంజీవ్, డి.దినేష్, బి.రామకృష్ణ, రమేష్, వీఆర్వోలు పాల్గొన్నారు.

తీరప్రాంత రక్షణకు శాశ్వత చర్యలు చేపట్టాలి


ఉప్పాడలో తీరప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

కొత్తపల్లి: కోతకు గురవుతున్న తీర ప్రాంత రక్షణకు ప్రభుత్వం శాశ్వత చర్యలు చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు కోరారు. కోతకు గురైన ఉప్పాడ తీరప్రాంతాన్ని, మత్స్యకార గృహాలను శుక్రవారం సీపీఎం నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాలు బేబీరాణి, మండల కార్యదర్శి గుత్రాల అప్పారెడ్డి, కె.నాగేశ్వరరావు, జి.వెంకట సుబ్బిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.